Registered No. HSE/49.

[Price : Rs.2-00 Paise

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

**No. 25 ]** **AMARAVATI, TUESDAY, 1st DECEMBER, 2020.**

## ANDHRA PRADESH BILLS

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 1st December, 2020.

## L. A. Bill No. 25 of 2020

**A BILL FURTHER TO AMEND THE ANDHRA PRADESH TAX ON PROFESSIONS, TRADES, CALLINGS AND EMPLOYMENTS ACT, 1987.**

Be it enacted by the Legislature of the State of Andhra Pradesh in the Seventy First Year of the Republic of India as follows,-

1. (1) This Act may be called the Andhra Pradesh Tax on Professions, Trades, Callings and Employments (Amendment) Act, 2020. *Short title and commencement.*

(2) It shall be deemed to have come into force with effect on and from 25.08.2020

2. In the Andhra Pradesh Tax on Professions, Trades, Callings and Employments Act, 1987, in the First Schedule, in the table,- *Amendment to the First Schedule. Act No. 22 of 1987.*

(i) For Sl. Nos. 4,7,9,14,18,21, 25 and 31 and the corresponding entries, the following shall be substituted, namely,-

| Sl. No | Description | Tax Per Month (PM) or Per Annum (PA) Rs. |
|---|---|---|
| 4 | Contractors scoring annual turnover as under:<br>(a) Below Rs. 10 lakhs | Nil |
| | (b) From Rs. 10 lakh to Rs.25 lakhs | 2000 PA |
| | (c) Above Rs.25 lakhs | 2500 PA |
| 7 | Persons employed in the motion picture industry namely:- Film Producers, Film Distributors, Film Directors, Cinematograph Film Processors, Directors of Photography, Music Directors, Choreographers, Lyricists, Actors and Actresses, Story writers, Play-back singers, Recordists, Editors, Owners or Lessees of outdoor film units, Assistant Music Directors, Assistant director of Photography, Cameraman, Still Photographers, Junior Artists, Production Managers, Assistant Directors, Assistant Cameraman, Assistant Recordists, Assistant Editors, Musicians and Dancers | 2500 PA |
| 9 | Owners or Lessees of factories as defined under the Factories Act, 1948 with annual turnover as follows: | |
| | i) Below Rs. 10 Lakhs | Nil |
| | ii) From Rs.10 Lakhs to Rs.25 Lakhs | 2000 PA |
| | iii) Above Rs.25 Lakhs | 2500 PA |
| 14 | Owners or Lessees of Hotels, Restaurants, Bars or Lodging Houses having annual turnover as follows :<br>i) Below Rs.10 Lakhs | Nil |
| | ii) From Rs.10 lakhs to 25 lakhs | 2000 PA |
| | iii Above Rs 25 lakhs ) | 2500 PA |
| 18 | Co-operative Societies registered under the A.P. Co-operative Societies Act, 1964 and engaged in any profession, trade or calling:<br>i) Village and Mandal level<br>ii) District and State level societies | Nil<br>2500 PA |
| 21 | Each Partner of a firm drawing remuneration from the firm engaged in any Profession, trade or calling. | 2500 PA |
| 25 | Video Cassette, DVD, CD Libraries. | 2500 PA |
| 31 | Weigh Bridge Operators | 2500 PA |

(ii) The entry at Sl.No.36 shall be omitted.

(iii) After SI.No.39, the following new entry shall be inserted, namely,-

| SI. No. | Description | Tax per month (PM) or Per Annum (PA) Rs. |
|---|---|---|
| 39A | All Restaurants, Takeaway food Points, canteens and curry points. | 2500 PA |

## STATEMENT OF OBJECTS AND REASONS

The Andhra Pradesh Tax on Professions, Trades, Callings and Employments Act, 1987 provides for levy and collection of tax on Professions, Trades, Callings and Employments. The First Schedule appended to the Act specifies the rates of tax applicable to different categories of tax payers. The last revision of Profession Tax rates was done in 2013. Since then, many changes have taken place in the economic scenario positively impacting the incomes of different categories of Professionals warranting upward revision of tax slabs in certain categories.

Besides, the COVID-19 lockdown implemented since 23rd March, 2020 in the State following the directions of Ministry of Home Affairs, Government of India, had resulted in cessation of all the economic activities in the State seriously affecting the revenues of the State including Profession Tax collections during the months of April, May, June, July, August and September 2020. During the current year, Profession tax collections up to September, 2020 were only Rs.83.54 Cr as against the collection of Rs. 106.24 Cr up to September, 2019 in the previous year, registering a fall of (-)21.37%. The fall in Profession Tax Collections impacted the grants to local authorities as specified in section 35 of the Profession Tax Act.

Taking all the factors into consideration, Government have decided to rationalize the rates of Profession Tax for certain categories of tax payers taking care that the maximum tax payable by any person does not exceed the Constitutional Ceiling of Rs.2500/- per annum. Giving effect to the decision, Government have issued a notification in G.O.Ms.No.223, Revenue (CT-II) Department, Dated: 24.08.2020, in exercise of the powers conferred under sub-section (1) of section 37 of the Profession tax Act. sub-section (2) of section 37 mandates that the notification issued under sub-section (1) shall be replaced by a Bill introduced in the Legislative Assembly during the next session following the date of issue of notification.

This Bill seeks to give statutory validity to the aforesaid notification as mandated under section 37(2) of the Andhra Pradesh Tax on Professions, Trades, Callings and Employments Act, 1987 and also to incorporate all the proposed amendments in the enactment.

**K. NARAYANA SWAMY,**
DEPUTY CHIEF MINISTER
(EXCISE & COMMERCIAL TAXES)

**FINANCIAL MEMORANDUM**

The Andhra Pradesh Tax on Professions, Trades, Callings and Employments (Amendment) Bill, 2020 seeks to replace the Notification issued rationalizing the tax slabs of certain categories of tax payers. The rationalization coupled with expanded tax payer base yields additional revenue of about Rs. 160 Cr per annum.

**K. NARAYANA SWAMY,**
DEPUTY CHIEF MINISTER
(EXCISE & COMMERCIAL TAXES)

**MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLEY**

The Andhra Pradesh Tax on Professions, Trades, Callings and Employments (Amendment) Bill, 2020, after it is passed by the Legislature of the State, may be submitted to the Governor for his assent under article 200 of the Constitution of India.

**K. NARAYANA SWAMY,**
DEPUTY CHIEF MINISTER
(EXCISE & COMMERCIAL TAXES)

**P. BALAKRISHNAMACHARYULU,**
Secretary to State Legislature.

**ఆంధ్రప్రదేశ్ బిల్లులు**

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ**

**ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో**

**2020, డిసెంబరు నెల, 1వ తేదీన ప్రవేశపెట్టబడినది.**

## 2020లోని 25వ శాసనసభ బిల్లు

**ఆంధ్రప్రదేశ్ వృత్తులు, వ్యాపారములు, ఆజీవికలు మరియు ఉద్యోగములపై పన్ను విధింపు చట్టము, 1987ను ఇంకనూ సవరించుటకైన బిల్లు.**

భారత ప్రజారాజ్యపు డెబ్బై ఒకటవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలిచే ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది:-

సంగ్రహనామము మరియు ప్రారంభము.

1\. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ వృత్తులు, వ్యాపారములు, ఆజీవికలు మరియు ఉద్యోగములపై పన్ను విధింపు (సవరణ) చట్టము, 2020 అని పేర్కొనవచ్చును.

(2) ఇది, 2020 ఆగస్టు 25వ తేదీన మరియు అప్పటి నుండి అమలులోనికి వచ్చినట్లు భావించబడవలెను.

మొదటి అనుసూచికి సవరణ. 1987లోని 22వ చట్టము.

2\. ఆంధ్రప్రదేశ్ వృత్తులు, వ్యాపారములు, ఆజీవికలు మరియు ఉద్యోగములపై పన్ను విధింపు చట్టము, 1987 యొక్క మొదటి అనుసూచిలో గల పట్టికలోని,-

(i) వరుస సంఖ్యలు 4,7,9,14,18,21,25 మరియు 31 మరియు వాటికి సంబంధించిన నమోదులకు బదులుగా ఈ క్రింది వాటిని ఉంచవలెను, అవేవనగా,-

| వరుస సంఖ్య | వివరణ | నెల ఒక్కింటికి (పిఎమ్) లేదా సంవత్సరం ఒక్కింటికి (పిఎ) పన్ను రూపాయలలో |
|---|---|---|
| 4. | క్రింది విధంగా వార్షిక టర్నోవరు గల కాంట్రాక్టర్లు | |
| | (ఎ) రూ.10 లక్షలకు తక్కువ | లేదు |
| | (బి) రూ.10 లక్షల నుండి రూ.25 లక్షల వరకు | 2,000 పిఎ |
| | (సి) రూ.25 లక్షలకు పైబడి | 2,500 పిఎ |
| 7. | చలనచిత్ర పరిశ్రమలో ఉద్యోగం చేయు వ్యక్తులు అనగా:- చలనచిత్ర నిర్మాతలు, చలనచిత్ర పంపిణీదారులు చలనచిత్ర దర్శకులు, సినిమాటోగ్రఫీ ఫిల్మ్ ప్రాసెసర్లు, ఫోటోగ్రఫీ డైరెక్టర్లు, సంగీత దర్శకులు, కొరియోగ్రాఫర్లు, పాటల రచయితలు, నటులు మరియు నటీమణులు, కథారచయితలు, నేపథ్య గాయకులు, రికార్డిస్టులు, ఎడిటర్లు, అవుట్‌డోర్ ఫిల్మ్ యూనిట్ల యజమానులు లేక కౌలుదారులు, సహాయ సంగీత దర్శకులు, సహాయ ఫోటోగ్రఫీ దర్శకులు, కెమేరామ్యాన్, స్టిల్ ఫోటోగ్రాఫర్లు, జూనియర్ ఆర్టిస్టులు, ప్రొడక్షన్ మేనేజర్లు, సహాయ దర్శకులు, సహాయ కెమేరామ్యాన్, సహాయ రికార్డిస్టులు, సహాయ ఎడిటర్లు, సంగీత కళాకారులు, నాట్య కళాకారులు. | 2,500 పిఎ |

| | | |
|---|---|---|
| 9. | క్రింద పేర్కొనిన వార్షిక టర్నోవరుతో ఫ్యాక్టరీల చట్టము, 1948 క్రింద నిర్వచించినట్లుగా ఫ్యాక్టరీల యజమానులు లేక కౌలుదార్లు: | |
| | (i) రూ.10 లక్షల కంటే తక్కువ | లేదు |
| | (ii) రూ.10 లక్షల నుండి రూ.25 లక్షల వరకు | 2,000 పిఎ |
| | (iii) రూ.25 లక్షలకుపైబడి | 2,500 పిఎ |
| 14. | క్రింద పేర్కొనిన వార్షిక టర్నోవరు ఉన్న హోటళ్ళు రెస్టారెంట్లు, బార్లు లేక లాడ్జింగు గృహముల యజమానులు లేక కౌలుదార్లు: | |
| | (i) రూ.10 లక్షల కంటె తక్కువ | లేదు |
| | (ii) రూ.10 లక్షల నుండి రూ.25 లక్షల వరకు | 2,000 పిఎ |
| | (iii) రూ.25 లక్షలకు పైబడి | 2,500 పిఎ |
| 18. | ఆంధ్రప్రదేశ్ సహకార సంఘముల చట్టము, 1964 క్రింద రిజిస్టరు చేయబడిన సహకార సంఘములు మరియు ఏదేని వృత్తి వ్యాపారము లేక ఆజీవికలలో నియుక్తులైనవారు. | |
| | (i) గ్రామ మరియు మండలి స్థాయి | లేదు |
| | (ii) జిల్లా మరియు రాష్ట్రస్థాయి సంఘాలు | 2,500 పిఎ |
| 21 | ఏదేని వృత్తి, వ్యాపారము లేక ఆజీవికలలో నిమగ్నమైన ఫర్మునుండి పారితోషికము పొందుచున్న ప్రతియొక భాగస్వామి | 2,500 పిఎ |
| 25 | వీడియోక్యాసెట్లు, డివిడి, సిడి లైబ్రరీలు | 2,500 పిఎ |
| 31 | వేబ్రిడ్జీ ఆపరేటర్లు | 2,500 పిఎ |

(ii) వరుస సంఖ్య నెం.36 వద్ద నమోదును వదిలివేయవలెను.

(iii) వరుస సంఖ్య నెం.39 తరువాత ఈ క్రింది కొత్త నమోదును చొప్పించవలెను, అదేదనగా,-

| వరుస సంఖ్య | వివరణ | నెల ఒక్కింటికి (పిఎమ్) లేదా సంవత్సరం ఒక్కింటికి (పిఎ) పన్ను రూపాయలలో |
|---|---|---|
| 39ఏ | అన్ని రెస్టారెంట్లు, టేక్ ఎవేఫుడ్ పాయింట్లు, క్యాంటీన్లు, మరియు కర్రీ పాయింట్లు | 2500 పిఎ |

## ఉద్దేశాలు - కారణాలు

ఆంధ్రప్రదేశ్ వృత్తులు, వ్యాపారములు, ఆజీవికలు మరియు ఉద్యోగములపై పన్ను విధింపు చట్టము, 1987, వృత్తులు, వ్యాపారములు, ఆజీవికలు మరియు ఉద్యోగములపై పన్ను విధించి, సేకరించుటకు వీలు కల్పిస్తుంది. ఈ చట్టమునకు అనుబంధంగా ఉన్న మొదటి అనుసూచి వివిధ కేటగిరీల చెల్లింపుదారులకు వర్తింపచేయదగు పన్ను రేట్లను నిర్దిష్టపరుస్తుంది. 2013లో తుదిగా వృత్తిపన్ను రేట్లను సవరించడం జరిగింది. అప్పటి నుండి వివిధ కేటగిరీల వృత్తుల ఆదాయములను ప్రభావితం చేస్తూ ఆర్థిక రంగములో నిశ్చయంగా చాలా మార్పులు చోటు చేసుకున్నాయి. ఇది, కొన్ని కేటగిరీలలో పన్ను స్లాబ్‌లను ఎగువకు సవరించాలని ఆదేశిస్తున్నది.

దీనికితోడు, భారత ప్రభుత్వ దేశీయ వ్యవహారాల మంత్రిత్వశాఖ ఆదేశములననుసరించి రాష్ట్రములో 2020 మార్చి 23 నుండి అమలుచేసిన కోవిడ్-19 లాక్‌డౌన్ రాష్ట్రంలోని ఆర్థిక కార్యకలాపాలన్నింటినీ పూర్తిగా స్తంభింపచేసి, 2020 ఏప్రిల్, మే, జూన్ జూలై, ఆగష్టు మరియు సెప్టెంబరు మాసములలో వృత్తిపన్ను వసూళ్ళతో సహా రాష్ట్ర రాబడులను తీవ్రంగా ప్రభావితం చేసింది. ప్రస్తుత సంవత్సరములో, 2020 సెప్టెంబరు వరకు వృత్తి పన్ను గత సంవత్సరం, వసూళ్ళు రూ.83.54 కోట్లు మాత్రమే కాగా, ఇది గత సంవత్సరం 2019, సెప్టెంబరు వరకు రూ.106.24 కోట్లు వసూలుగా ఉండి ఇది (-)21.37% తగ్గుదలగా నమోదయ్యింది. వృత్తి పన్ను వసూళ్ళలోని ఈ తగ్గుదల వృత్తి పన్ను చట్టంలోని 35వ పరిచ్ఛేదములో నిర్దిష్టపరచిన స్థానిక ప్రాధికార సంస్థలకు ఇచ్చే గ్రాంట్లపై ప్రభావం చూపింది.

పై వాస్తవ పరిస్థితులన్నింటినీ పరిగణనలోనికి తీసుకొని, ప్రభుత్వం ఎవరేని వ్యక్తి చెల్లించదగు గరిష్ట పన్ను వార్షికంగా రూ.2,500/-ల రాజ్యాంగ పరిమితికి మించకుండా చర్య తీసుకుంటూ కొన్ని కేటగిరీల పన్ను చెల్లింపుదారుల వృత్తి పన్ను రేట్లను హేతుబద్ధం చేయాలని నిర్ణయించింది. ఈ నిర్ణయాన్ని అమలు చేయడానికై ప్రభుత్వం, వృత్తి పన్ను చట్టంలోని 37వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) క్రింద ఒసగబడిన అధికారములను వినియోగిస్తూ 24-8-2020 తేదీగల రెవెన్యూ (సిటి-II) శాఖ, జి.ఓ.ఎంఎస్.నెం.223లో ఒక అధిసూచనను జారీ చేసింది. ఈ అధిసూచనను జారీచేసిన తదనంతర శాసనసభ సమావేశములో ఉప-పరిచ్ఛేదము (1) క్రింద జారీచేసిన ఈ అధిసూచన స్థానే బిల్లును ప్రవేశపెట్టవలెనని 37వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (2) ఆదేశిస్తుంది.

ఈ బిల్లు, ఆంధ్రప్రదేశ్ వృత్తులు, వ్యాపారములు, ఆజీవికలు మరియు ఉద్యోగములపై పన్ను విధింపు చట్టము, 1987 లోని 37(2) పరిచ్ఛేదము క్రింద ఆదేశించినట్లుగా, పైన పేర్కొన్న అధిసూచనకు చట్టబద్ధమైన శాసనమాన్యతను కల్పించుటకు మరియు సదరు శాసనములో ప్రతిపాదించిన సవరణలను చేర్చుటకు ఉద్దేశిస్తున్నది.

కళత్తూరు నారాయణస్వామి
ఉప ముఖ్యమంత్రి
ఆబ్కారీ మరియు వాణిజ్య పన్నులు

## ఆర్థిక వివరణ

ఆంధ్రప్రదేశ్ వృత్తులు, వ్యాపారములు, ఆజీవికలు మరియు ఉద్యోగములపై పన్ను విధింపు (సవరణ) బిల్లు, 2020 స్థానంలో కొన్ని కేటగిరీల పన్ను చెల్లింపుదారుల పన్ను స్లాబులను హేతుబద్ధీకరిస్తూ జారీచేసిన అధిసూచనను ఉంచాలని ఉద్దేశిస్తున్నది. హేతుబద్ధీకరణ వలన సంవత్సరానికి దాదాపు రూ.160 కోట్ల అదనపు ఆదాయం సమకూరనున్నది.

కళత్తూరు నారాయణస్వామి
ఉప ముఖ్యమంత్రి
అబ్కారీ మరియు వాణిజ్య పన్నులు

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.**

ఆంధ్రప్రదేశ్ వృత్తులు, వ్యాపారములు, ఆజీవికలు మరియు ఉద్యోగములపై పన్ను విధింపు (సవరణ) బిల్లు, 2020ను రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన పిమ్మట భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

కళత్తూరు నారాయణస్వామి
ఉప ముఖ్యమంత్రి
ఆబ్కారీ మరియు వాణిజ్య పన్నులు

**పి. బాలకృష్ణమాచార్యులు,**
రాష్ట్ర శాసన మండలి కార్యదర్శి.

Printed by the Commissioner of Printing at A.P. Legislative Assembly Printing Press, Amaravati.